క్లుప్తంగా

సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాజాపల్లి గ్రామంలో మంగళవారం స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా సంతకాల సేకరణ విజయవంతం చేయాలని గ్రామ అధ్యక్షుడు అజిత్ మహరాజ్ కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదల రాజ్యస్థాపనకు డాక్టర్ విశారదన్ మహరాజు చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర 30న ఎల్బీనగర్ బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌మహరాజ్, సర్పంచ్ సరిత, రామయ్య, ఎంపీటీసీ నాగరాజు తదితరులున్నారు.

కార్యదర్శిని నియమించండి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఇన్‌చార్జి కార్యదర్శితో పనులు కావడం లేదని, గ్రామానికి పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కలెక్టర్‌కు సర్పంచ్ కర్ర సత్యప్రసన్న విన్నవించారు.

పేదలకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న రవీందర్

శంకరపట్నం: పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బావండ్ల రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మారం గ్రామాన్ని సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 40 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని ప్రజలు తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే గ్రామాన్ని సందర్శించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మూషం ఆంజనేయులు, దేవునూరి రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'విపత్కర పరిస్థితుల్లో ఆత్మీయ సమ్మేళనాలు సిగ్గుచేటు'



పంటలను పరిశీలిస్తున్న నాయకులు

రామడుగు: అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు అరిగోసపడుతుంటే బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం సిగ్గు చేటని టీటీడీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగ అంజయ్య విమర్శించారు. మండలంలోని కుర్మపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో మంగళవారం పంటలను పరిశీలించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ అమిరిశెట్టి సుధాకర్, కాంతయ్య, లక్ష్మీనర్సయ్య పలువురు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి



విలపిస్తున్న రైతు మొండయ్య

సైదాపూర్: మండలంలోని ఘనపూర్‌లో మంగళవారం విద్యుత్ షాకుతో కాడెద్దు మృతి చెందింది. బాసరాజు మొండయ్య తన వ్యవసాయ క్షేత్రంలో నీరు తాగించేందుకు పశువులను ఒడ్డు పైనుంచి తీసుకెళ్తుండగా విద్యుత్ స్తంభం సపోర్ట్ వైర్ తగిలింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా సుమారు రూ.50 వేలు నష్టం జరిగిందని రైతు బోరున విలపించాడు.

దేశానికి దిక్సూచి తెలంగాణ

- కేంద్రం తెలంగాణకు నిధులు ఇస్తలేదు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్



గంగాధర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మానకొండూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

హుజూరాబాద్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలు, యువకులను నక్సలైట్ల పేరుతో పోలీసులు వేధించేవారని, నిత్యం రక్తపాతం, గ్రామాల్లో అలజడి వంటి వార్తలు పేపర్లలో వచ్చేవని, తెలంగాణ ఏర్పడిన తర్వాత రోజులు మారాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పార్టీ ఆవిర్భవించిందని, మిషన్ కాకతీయతో చెరువు, కుంటలను మరమ్మతు చేశామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. కాజీపేట నుంచి హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయించి ఎంపీ బండి సంజయ్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వడం లేదని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్రానికి వచ్చి తప్పుడు లెక్కలు చెప్పి వెళ్లారని విమర్శించారు. యువత సంక్షేమం, అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ పెట్టాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మాజీ మంత్రి ఇనుగల పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం..బలగం

హుజూరాబాద్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా, కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం..బలగమని పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే సీటు సీఎం కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని, ఎమ్మెల్యేగా గెలిస్తే హుజూరాబాద్‌ను మరో సిద్దిపేటలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మధురానగర్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించిన పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మధురానగర్ చౌరస్తాకు అక్కడి నుంచి సమావేశ స్థలానికి కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య చేరుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కృషితో బీఆర్ఎస్ ఎదురులేని శక్తిగా నిలిచిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ సస్యశ్యామలమైందన్నారు. మిషన్ భగీరథ, కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల విద్యుత్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, ముఖ్యమంత్రి సహాయనిధి తదితర పథకాలు అమలుచేస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఆరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశంలో బీఆర్ఎస్‌కు ఆదరణ

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: దేశంలో బీఆర్ఎస్‌కు ఆదరణ ఉందని, రాబోయే రోజుల్లో పార్టీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూర్‌లో పార్టీ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. అంతకు ముందు మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద పార్టీ జెండా ఎగురువేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. వ్యవసాయం, రైతు సంక్షేమం, సామాజిక భద్రత, మహిళా శ్రేయస్సు, బీసీ, దళిత సంక్షేమం, విద్యా, ఉద్యోగం, పల్లె ప్రగతి తదితర అంశాలపై పలువురు నాయకులు తీర్మానాలు ప్రతిపాదించగా సభలో ఆమోదించారు. తెలంగాణా ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయాలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామక్రిష్ణారావు తెలంగాణ ఏర్పాటుకు ముందు పరిస్థితులను గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటలు అలరించాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సిద్దం వేణు, రవీందర్, కవిత, ఎంపీపీ ముద్దసాని సులోచన, సింగిల్ విండో అధ్యక్షులు నల్ల గోవిందారెడ్డి, కేతిరెడ్డి వనిత, నాయకులు ఉల్లెంగుల ఏకానందం,సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, గోపాల్‌రెడ్డి నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమాచారం

బాధ్యతల స్వీకరణ



శుభాకాంక్షలు తెలుపుతున్న అధ్యాపకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా పి.లక్ష్మినరసింహ మూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్న ఆయనకు అదనపు బాధ్యతలు ఇస్తూ కళాశాల విద్యా కమిషనర్, కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ఉత్తర్వుల జారీచేశారు. బోధన, బోధనేతర సిబ్బంది లక్ష్మీనరసింహమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ దినకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మధు,ఉదయశ్రీ, చారి, సమ్మయ్య, రాజకుమార్, హరిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ రమేష్,స్వరూప, స్వప్న పాషా, రమేష్, రాజ్ కుమార్, శ్రీలత, స్పందన పాల్గొన్నారు.

ప్రోగ్రెస్ కార్డులు అందజేత



గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు మంగళవారం ప్రోగ్రెస్ కార్డులను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇశ్రత్ అందజేశారు. కేంద్రాల ద్వారా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మూడేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ శారద, పుష్పలత, రేణుక, సుప్రియ, తిరుపతి, మంజుల, ప్రవంతి, హేమలత పాల్గొన్నారు.

మలేరియాను నిర్మూలిద్దాం



మానకొండూర్‌రూరల్: వైద్యసిబ్బంది ర్యాలీ

మానకొండూర్‌రూరల్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వెల్ది ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది మంగళవారం లక్ష్మీపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గ్రామస్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బియాబని, హెచ్ఈవో జీవన్‌రెడ్డి, సూపర్‌వైజర్ ఎండీ. జుబేర్, ఎండీ ఇజాజ్, హెచ్‌వి స్వప్న, సిబ్బంది శ్రీలత, సుజాత, స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



జమ్మికుంట: ప్లకార్డులతో అవగాహన

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ వైద్యాధికారి సనా జవేరియా ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటినిల్వలు, చెత్తాచెదారం లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రత్నకుమారి, అరుణ, సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సు స్వప్న, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



చిగురుమామిడి: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చిగురుమామిడి: మండల కేంద్రం పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు చిగురుమామిడిలో ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దోమ పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు ప్రత్యూష, అప్షన, సూపర్‌వైజర్ హాజీబాబా, ఫార్మాసిస్టు రామేశం, స్టాఫ్‌నర్స్ భారతి, గాయత్రి, ధనలక్ష్మి, కవిత, మమత, జ్యోతి, శైలజ, స్వాతి, మాతి, స్వరూప, రజిత పాల్గొన్నారు.

పంటల పరిశీలన

రామడుగు: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, రైతులు అధైర్యపడొద్దని రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని షానగర్‌లో వరి పంటలను మంగళవారం మండల వ్యవసాయాధికారి సంజీవరెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, నాయకులు కలిగేటి లక్ష్మణ్, సైండ్ల కరుణాకర్‌గా రైతులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిగురుమామిడి: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, నియోజకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పంటలు, తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు ఇప్పటి వరకు పరిశీలించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి

ఎకరాకు రూ.30వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు డి. లక్ష్మినారాయణ, ప్రధానకార్యదర్శి పి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బి వంశీకృష్ణ, నాయకులు వంగర మల్లేశం, బి ప్రశాంత్, కె పోచయ్య తదితరులున్నారు.

శంకరపట్నం: అకాల వర్షాలతో వరిపంటలకు నష్టం వాటిల్లిందని ఏవో శ్రీనివాస్ తెలిపారు. ఇప్పలపల్లి, అంబాల్‌పూర్ గ్రామాల్లో మంగళవారం ఏఈవో శైలజతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. 1,015 ఎకరాల్లో 693 మంది రైతుల పంటలకు నష్టం సంభవించిందన్నారు. ఆముదాలపల్లి, తాడికల్ గ్రామాల్లో అత్యధికంగా నష్టం వాటిల్లిందన్నారు. ఈదురుగాలకు తాడికల్, ఆముదాలపల్లి సెక్షన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని ఏఈలు సంపత్‌రెడ్డి, కుమారస్వామి తెలిపారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న కవ్వంపల్లి



హుజూరాబాద్‌రూరల్: తుమ్మనపల్లిలో...

గన్నేరువరం: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు అపారనష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందన్నారు. కేంద్రాలను ప్రారంభించారుకానీ కొనుగోళ్లు చేపట్టలేదని, ఇదేనా రైతు ప్రభుత్వామని ప్రశ్నించారు. వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడ కొమ్మెర రవీందర్‌రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, గ్రామశాఖ అధ్యక్షుడు కాంతాల శ్రీధర్‌రెడ్డి, కయ్యం సంపత్, గంప మహేష్, మార్గం మల్లేశం, రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పలనర్సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఎం హుజూరాబాద్ జోన్ కమిటీ సభ్యుడు గుండేటి వాసుదేవ్, కదిరే రమేష్, నాయకులు చెల్పూరి రాములు, కొంకటి చంద్రయ్య, కనకం రాజు, చిరంజీవి, రత్నం, చేరాలు, మహేష్, రవి, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



రామడుగు: మాట్లాడుతున్న పద్మాకర్‌రెడ్డి

రామడుగు: కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మంత్రి గంగుల కమలాకర్ జిల్లాలోనే కేంద్రాలు ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కలెక్టర్ స్పందించాలని, లేదంటే కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి అంజనేయులుగౌడ్, కనకారెడ్డి పాల్గొన్నారు.

పరిహారం అందించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రాజమల్లయ్య

రామడుగు: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య తహసీల్దార్ శంకర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



నియామకపత్రం అందిస్తున్న అన్వర్‌పాషా

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామ శ్రీరాజరాజేశ్వర గొర్రెల పెంపకందార్ల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం కార్యా లయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా పోతరవేని నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా మత్రి రాజయ్య, కార్యదర్శిగా ఆసర సంజీవ్, కోశాధికారిగా సీత రాజకొమురయ్య, డైరెక్టర్లు మత్రి అయిలయ్య, తొట్ల తిరుమల, పోతరవేని కనుకవ్వను ఎన్నుకున్నామని ఎన్నికల అధికారి ఎండీ అన్వర్‌పాషా, శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఒకరికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో శ్రీనివాస్‌రెడ్డి

తిమ్మాపూర్: మండలంలోని వచ్చునూర్‌లో కరెంటు షాక్‌తో ప్రైవేట్ హెల్పర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామశివారులో ఓ రైతుకు చెందిన విద్యుత్ వైర్లు సరి చేయడానికి గొల్లపల్లి గ్రామానికి చెందిన రేణికుంట సబ్ స్టేషన్ ప్రైవేట్ హెల్పర్ నీలం శ్రీనివాస్‌రెడ్డి వచ్చాడు. తీగలు చేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురయ్యాడు. ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని సబ్ స్టేషన్ సిబ్బంది, స్థానికులు ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా తప్పుడు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరా లేదని ఫ్యూజ్ వైర్ దగ్గరికి వెళ్లగానే షాకు తగిలిందని స్థానికులు తెలిపారు. విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపించారు. శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వివరించారు.

ఆర్థికసాయం అందజేత

వీణవంక: మండల కేంద్రానికి చెందిన దాసారపు బతుకయ్య-ప్రమీల, దాసారపు మల్లయ్య-సారమ్మ కూతుర్ల వివాహాలు ఇటీవల కాగా మా ఇంటి కానుకలో భాగంగా వీణవంకకు చెందిన ట్యూరిటో, యప్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి ఆర్థికసాయం చేశారు. మంగళవారం ఆయన అనుచరులు ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున అందించారు. ఈసందర్భంగా ఉదయానందన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ హమీద్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, సమీండ్ల చిట్టి, శ్రీదర్, రాజు, తాళ్లపల్లి కుమారస్వామి, పస్తం కుమార్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి...

వీణవంక: మండల కేంద్రానికి చెందిన కూచనపల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను సర్పంచ్ నీల కుమారస్వామి పరామర్శించారు. దహన సంస్కారాలకు రూ.3వేల ఆర్థికసాయం అందించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంట వార్డు సభ్యులు గొడుగు రాజు, రెడ్డిరాజుల భిక్షపతి ఉన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ఇల్లందకుంట: మండలంలోని మల్యాల ఎంపీపీఎస్ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ఇన్‌చార్జి విద్యాధికారి విడపు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫర్నీచర్, అనేక మౌలికసౌకర్యాలు సమకూరాయని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలనికోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం దబ్బెట రవీందర్, సర్పంచ్ సాంబయ్య, వైస్ ఎంపీపీ జ్యోత్స్న, ఉపసర్పంచ్ కుమార్, ఆర్డీఈ, ఏఈలు, హైస్కూల్ హెచ్‌ఎం విజేందర్‌రెడ్డి, టీచర్లు సుధాకర్, రమాదేవి, సరిత, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, సరోజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంఈవో విడపు శ్రీనివాస్

వృథాగా పోతున్నా పట్టించుకోరా..?



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి ఊరచెరువు నుంచి నీరు వృథాగా పోతుండటంతో మంగళవారం పలువురు మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. చెరువులోని చేపపిల్లలు బయటకు వెళ్తున్నాయని,గుర్తు తెలియని వ్యక్తులు తూంను ధ్వంసం చేశారని, దీంతో షటర్ పనిచేయక నీరంతా వృథాగా పోతోందని గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మామిడి సంపత్ ఆరోపించారు. గ్రామంలోని సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీలకు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. చేతికొచ్చిన వరిపంటలు కోయలేని పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. తహసీల్దార్ తక్షణం స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.